ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పాఠశాల విద్య
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ
# అభ్యసన ఫలితాలు

**తరగతి : 3** **విషయం : సైన్స్**

## విషయావగాహన

* తమ చుట్టూ ఉండే పరిసరాలలోని మొక్కల పత్రాలు, కాండం లక్షణాలను (ఆకారం, రంగు, స్వభావం, వాసన) పరిశీనాంశాల ఆధారంగా గుర్తిస్తారు.
* తమ చుట్టూ ఉండే పరిసరాలలోని పక్షుల, జంతువుల లక్షణాలను (ఆవాసం, కదలిక, ఆహారపు అలవాట్లు చేసే శబ్దాల గుర్తిస్తారు.
* కుటుంబ సభ్యుల మధ్యగల సంబంధాలను గుర్తించగలుగుతారు.
* వివిధ రకాల వస్తువులు (పాత్రలు, పొయ్యిలు, రవాణా సౌకర్యాలు, సమాచార వ్యవస్థలు) సంకేతాలు, (సైన్స్ చార్టులు) ప్రదేశాలు (ఇళ్ళ రకాల, ఆవాసాలు, బస్‌స్టాండ్, పెట్రోలు పంపు మొదలైనవి) పనులు (వ్యక్తులు చేసే వివిధ పనుల, వండే విధానం) ఇంటి వద్ద, పాఠశాల దగ్గర ఉండే ఇరుగు పొరుగును గుర్తించగలుగుతారు.
* వివిధ వయస్సుల వారికి అవసరమయ్యే ఆహారం గురించి వివరిస్తారు. పక్షులు, జంతువుల ఆహారం, పరిసరాలలో లభించే నీరు, ఆహారం గురించి తెలుపుతారు.
* వస్తువులు, పక్షులు, జంతువులు, లక్షణాలు, కృత్యాల ఆధారంగా పోలికలు, బేధాలు చెప్పగలుగుతారు. ఉదాహరణకు స్వరూపం, ఆవాసం, ఆహారం, చలనం, ఇష్టాఇష్టాలు మొదలైన వాటి ఆధారంగా పోలికలు, తేడాలు చెప్పగలుగుతారు.
* గతకాలంలో ఉన్న వస్తువులు, దుస్తులు, ఆటలు, ప్రజల వృత్తులకు నేడున్న వాటికి గల తేడాలు గుర్తిస్తారు.
* దిక్కులను గుర్తిస్తారు. చిన్న చిన్న పటాలలో ఉపయోగించే వాటికి సంకేతాలు, గుర్తులు, పదాలతో సూచిస్తారు. (జిల్లా, పాఠశాల, తరగతిగది మొదలైనవి)

## ప్రశ్నించడం-పరికల్పనలు చేయడం

* వివిధ పదార్థాల ధర్మాలను ఊహిస్తారు. పరిమాణాలను అంచనావేస్తారు. రోజువారీ ఉపయోగంలో ఉండే ప్రామాణిక కొలతలు (పిడికెడు, చెంచా, మగ్గు) ఉపయోగిస్తాడు.
* స్త్రీ, పురుషుల పాత్ర వారికి అందే ఆహారం, వారి ఆరోగ్యం, పాఠశాలకు వెళ్ళడం, పెద్దలు ప్రత్యేక అవసరాలు గల పిల్లల అవసరాలు గురించి బడిలో, ఇంటివద్ద, ఇరుగుపొరుగున జరుగుతుండే మూసపద్ధతులు, వివక్షతల గురించి ప్రశ్నిస్తారు. చర్చిస్తారు. తార్కికంగా ఆలోచిస్తారు మరియు ప్రతిస్పందిస్తారు.

## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు

* పరిశీలనలను, అనుభూతులను, వస్తువుల సమాచారాన్ని, కృత్యాలను, సందర్శించిన ప్రదేశాల గురించి నమోదుచేస్తారు. చంద్రకళలు, ఋతువులుమొదలైన వాటి క్రమానుగతాలను ఊహిస్తారు.
* చిత్రాలు, పోస్టర్లు, నామఫలకాలు, పుస్తకాలు, దృశ్యశ్రవణ పరికరాలు, తక్షణ సమాచారం, వార్తాలలోని ముఖ్యాంశాలు, కథలు, గేయాలు, అంతర్జాల వనరులు, డాక్యుమెంటరీలు, గ్రంథాలయ పుస్తకాలు, ఇతర వనరులను విషయాలను తెలుసుకునేందుకు వీలుగా పాఠ్యపుస్తకాలోపాటు ఉపయోగిస్తారు.

## బొమ్మలు గీయడం, నమూనాలు చేయడం ద్వారా భావ ప్రసారం

* బొమ్మలు గీయడం, డిజైన్‌లు, నమూనాలు చేయడం, పై నుండి, ముందు నుండి, పక్కల నుండి చూసినపుడు వస్తువులు కనిపించే విధానాన్ని గీస్తారు. నినాదాలు, గేయాలు రాస్తారు.

## ప్రశంస, నిజజీవిత వినియోగం

* కుటుంబ సభ్యులు చేసేపనులు, బాధ్యతలు వ్యక్తుల గుణాలు, రూపురేఖలు, అలవాట్లు, కట్టుబాట్లు గురించి తెలుపుతారు, కలిసిమెలిసి ఉండవలసిన అవసరం గురించి మౌఖికంగా, రాతపూర్వకంగా తెలుపుతారు.
* స్థానికంగా, ఇంటిలో, ఆరుబయట ఆడే ఆటలకు చెందిన నియమాలు పరిశీలిస్తారు.
* మంచిగా, చెడు ఆలోచనలతో స్పర్శించే వారి గురించి అభిప్రాయం చెపుతారు. ఒకే మాదిరిగా ఉండే పనులు చేస్తారు. ఆడుతారు. ఇంటిలో, బడిలో నీరు, ఆహారం వృధాచేయడం గురించి చెపుతారు.
* పరిసరాలలో ఉండే ప్రత్యేక అవసరాలుగల పిల్లలు, పెద్దలు, పక్షులు, జంతువులపట్ల సానుభూతి కలిగి ఉంటారు. సామర్థ్యాలలో, రూపురేఖలలో గల వైవిధ్యాన్ని, ఇష్టాఇష్టాలను, ఇల్లు బట్టలు వంటి కనీస అవసరాల గురించి సున్నితంగా వ్యవహరిస్తారు.